# ఋణం తీరింది



★

రచన : 'ప్రవీణ్ సుశ్రీ'

(గత సంచిక తరువాయి)

అసలిది శేఖరంగారిల్లు కాదేమోననే అనుమానం గూడా వచ్చింది. "ఎక్కడికి వెళ్ళుంటారు?" అనుకుంటూ "... కోటయ్య ఏమీ పాలుబోకనే" అలా రోడ్డుమీదకు వచ్చి నిలబడ్డాడు పరధ్యానంగా ఎవరన్నా తెలిసినవారగుపిస్తే అడుగవచ్చులెమ్మనుకుని.

'ఏం' ఓయ్ కోటయ్యా?... ఎప్పుడు రావడం? అంతా కుంలాసానా?...నీ భార్య ఎలా వుంది? అబ్బ! ఇన్ని నెలలున్నా వేమిటి?' అని పాత స్నేహితుడు పలుకరించాడు.

వెదకుతూన్న లత కాళ్ళకే పెనవేసుకున్నట్లుగానే అయ్యింది కోటయ్యకు. "అక్కడ మా చెల్లెలుంది గదా!...రానివ్వలేదు...నాకు బోల్డు సెలవుందయ్యో? వుండిపొయ్యా! ... సరేగానీ! ... రంగనాథం, మన శేఖరంగారూ! ... భుజంగరావుగారు! వీళ్ళంతా ఎక్కడకు వెళ్ళారు? బదిలీ చేశారేంటి? ఆయన్ను?"

"ఇంకేం శేఖరం బాబురా బాబూ!...వాళ్ళ నాన్న భుజంగరావా భుజించేరావా?...అందరూ! పోయారు. కట్ట కట్టుకుని" రంగనాథం అన్నాడు. కోటయ్యకిదేమో అవగాహన కాలేదు. భయోద్వేగ చిత్తుడయ్యాడు. అతనిలో ఆవేశం హెచ్చింది...

"ఏమిటి రంగనాథం నువ్వంటుంది?"

"ఓహో! నీకు తెలియదుకాబోల్ను అయినా భుజంగరావుగారి సంగతి నీకు తెలియందేముంది చెప్పు? ఇంటిచుట్టూ అప్పులయ్యె! ఇల్లేమో తాకట్టులో వుంది. తీర్చలేకపోయాడు. బాకీలవాళ్ళు వూరుకుంటారామరి? ఇల్లు స్వాధీనం చేసుకున్నారు. తలో వస్తువూ పట్టుక పోయారు" కోటయ్య నివ్వెరపోయాడు. అతని హృది స్పందన హెచ్చింది. "మరి వాళ్ళంతా ఇప్పుడెక్కడికి వెళ్ళారు?" ఆత్రుతతోనే అడిగాడు.

"ఎక్కడికి వెళ్ళారో ఎవరికీ తెలియదు" అయినా ఇంకా ఎవరున్నారు? భుజంగరావుగారే!...పిల్లలతో అర్ధరాత్రప్పుడు అదృశ్యమైయ్యారు!... పాపం! సుందరమ్మగారు కలరా తగిలిపోయారు.

"ఆ! సుందరమ్మగారు పొయ్యారా పాపం?" ఏదో వణుకుతున్న కంఠంతో—

"అంతే! గాదు శేఖరంగారి భార్య భర్తని యావజ్జీవ ఖైదిగా పంపారని తెలియగానే ఆవిడ ఆత్మహత్య చేసుకుంది. పాపం పిల్లాడుగూడా!" రంగనాథం గొంతు జీరబోయింది. చెప్పలేకనే సగంలో ఆపేశాడు.

కోటయ్యకిదంతా అసంగతంగా! అనూహ్యంగానే అయ్యింది. మస్తిష్కం వేడెక్కింది. ఏదో అతనిలో అతనికే తెలియని నూత్న శక్తి ప్రబలింది. వణికి పోతున్నారు. పెదాలు వణుకుతున్నాయి. "రంగనాథం ఏమిటీ నీవు చెప్తున్నది?...నాకు నిజంగా పిచ్చి ఎక్కుతూంది ... శేఖరంబాబుగార్ని అరెస్టు చేశారా?...లక్ష్మమ్మగారు చనిపోయారా?"...ఇక చెప్పకు...ఇంకేమీ చెప్పకు...నేను వినలేను...నేను విని భరించలేను" అంటూ కోటయ్య బిగ్గరగానే అరిచేశాడు.

"ఔను కోటయ్యా! నీవు వూరికెళ్ళావే? ఆ రోజు రాత్రి మీ ఆఫీసు మేనేజరును హత్య చేసి మూడు వందలు కాజేశాట్ట. కోటయ్య వులుకూ, పలుకూ లేకుండా కొయ్య బారిపోవడం గమనించిన రంగనాథం

అర్ధోక్తిలో అర్ధంలేకుండా ఆపి, "అర్జంటుగా బజారు వెళ్ళాల్సిన పని వుంది వెళ్ళొస్తా" అంటూ జవాబుకోసమైనా ఎదురు చూడకుండా వెళ్ళిపోయాడు. రంగనాథం వెళ్ళిందీ లేనిదీ గూడా గమనించే స్థితిలో లేదు కోటయ్య. అతని చేతుల్లో పండ్లూ, పూలూ అప్రయత్నంగానే నేలరాలి దొర్లుకుంటూ వెళ్ళి ప్రక్క మురుగు కాల్వలో పడ్డాయ్!

కోటయ్య, అచేతునుడయ్యాడు. అప్పటికిగాని తన స్మృతి పదానికి 'మూడు వందలు' స్ఫురించలేదు. తాను నిలబడ్డ భూమిక్రిందే కొన్ని కోట్ల అగ్నిగుండాలు రగులుతూన్నట్లుగా వుంది. నిలువెల్లా వణికిపోతున్నాడు. అతని కనుదోయిలో నీళ్ళు సుడిగుండాలులా తిరుగుతున్నాయి!

నిజంగానా! శేఖరుబాబూ! ఎంతపని చేశారు? నా భార్యకోసం బంగారులాంటి మిమ్మల్ని పొట్టబెట్టుకున్నా బాబూ! మీ కుటుంబంలో చిచ్చుపెట్టి మిమ్మల్ని చెట్టుకొకర్నిగా చేసి పండంటి కాపురాన్ని పాడుచేసిన పాపాత్ముణ్ణి బాబూ! ఇప్పటికైనా మీ ఋణం తీరిందని మీరనుకుంటున్నారు, నేను సుఖం వుంటానని అనుకుంటున్నారు గదూ... లేదు... లే బాబూ! లేదు మీరులేని సుఖం నా కింకెక్క బాబూ! నా కెందుకు? ఈ పాపికి లోకంలో తా లేదు...నిష్కృతిలేదు బాబూ! ఇదిగో వస్తున్నా ఋణం నేనిపుడే తీర్చుకుంటా!" అని కేకలువేస్తు ఎక్కడికో పరుగెత్తుకుంటూ వెళ్ళిపోయాడు పిచ్చి

★ ★ ★

మర్నాడు మామూలుగానే భళ్ళున తెల్లవారిం మామూలుగా అలవాటుప్రకారం తెల్లచీర పవిత్రత సూచిస్తూ మందస్మితయై అగుపించవల ప్రకృతిమాత ఆరోజు జుత్తు విరబోసుకున విష వదనయై వికారంగానే అగుపిస్తున్నట్లుగ వుంది.

ఊరి వెలుపలనున్న వేప చెట్టుకు కోటయ్య బక బిక్కిన శరీరం వ్రేలాడ్తూవుంది. బాలభాస్క లేత కిరణాలు భారంగానే భూమిమీదకు ప్రాక్కుం పోయి ఆ కళేబరాన్ని మెల్లగా స్పృశిస్తున్నాయి.

(సంపూర్ణం)

Phone : Office : 22168
Resi. : 32518

Grams : "PALASIRAMA"

"SVF" ఎలక్ట్రికల్ మోటారులు "SVF" సెంట్రిఫ్యూగల్ పంపులు.

స్లైడ్ రీల్సు మరియు W-I స్ప్లిట్ పుల్లీస్.



మీ వ్యవసాయానికి కావలసిన నీళ్ళను,

అతి సులువుగా సరఫరా చేయగలదు.



: వివరములకు :

Sri Venkatesa Foundry
9-152, Patel Road,
COIMBATORE-641 009.

Sales Branch :
Sri Venkatesa Foundry
12-A, Thambu Chetty Street,
MADRAS - 600 001.